90)గుండక్రియ

ప|| నమ్మిన దొకటే నాకు నీశరణము | యెమ్మెలసంసార మింతే యిందేమిగలదు ||

చ|| యేటికర్మము నాకేటిధర్మము | యేటిదో నే జేయగా నీ కేమి గూడెను |
నాటకపుతొంటివారు నడిచినమార్గమని | యీటుకు జేసేగాక యిందేమి గలదు ||

చ|| యేడతపము నా కేడజపము నే | వాడిక జేయగ నీకు వచ్చినదేమి |
బెడిదపుబెద్దలెల్లా బెట్టినతిట్టములంటా | యీడుకు జేసెగాక యిందేమి గలదు ||

చ|| యెక్కడిపుణ్యము నా కెక్కడిభోగములు | యిక్కువ నన్నిట్ల జేసి యేమిగంటివి |
నిక్కపుశ్రీవేంకటేశ నిన్ను గనుటగాక | యెక్కడి కెక్కడిమాయ లిందేమి గలదు ||